నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

సోమవారం 4 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 4, 2023 | JAGTIAL | పేజీలు : 8 PAGES


### కల్వకుంట్ల తారకరామారావు
పార్టీ : బీఆర్ఎస్
నియోజకవర్గం : సిరిసిల్ల
వచ్చిన ఓట్లు : 88,761
మెజార్టీ : 29,687

### పాడి కౌశిక్‌రెడ్డి
పార్టీ : బీఆర్ఎస్
నియోజకవర్గం : హుజూరాబాద్
వచ్చిన ఓట్లు : 80,333
మెజార్టీ : 16,873

### డాక్టర్ సంజయ్‌కుమార్
పార్టీ : బీఆర్ఎస్
నియోజకవర్గం : జగిత్యాల
వచ్చిన ఓట్లు : 70,243
మెజార్టీ : 15,822

### పొన్నం ప్రభాకర్
పార్టీ : కాంగ్రెస్
నియోజకవర్గం : హుస్నాబాద్
వచ్చిన ఓట్లు : 99,769
మెజార్టీ : 19,344

### అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
పార్టీ : కాంగ్రెస్
నియోజకవర్గం : ధర్మపురి
వచ్చిన ఓట్లు : 91,393
మెజార్టీ : 22,039

### డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
పార్టీ : బీఆర్ఎస్
నియోజకవర్గం : కోరుట్ల
వచ్చిన ఓట్లు : 72,115
మెజార్టీ : 10,305

### గంగుల కమలాకర్
పార్టీ : బీఆర్ఎస్
నియోజకవర్గం : కరీంనగర్
వచ్చిన ఓట్లు : 92,179
మెజార్టీ : 3,163



### మేడిపల్లి సత్యం
పార్టీ : కాంగ్రెస్
నియోజకవర్గం : చొప్పదండి
వచ్చిన ఓట్లు : 90,395
మెజార్టీ : 37,439

### చింతకుంట విజయరమణారావు
పార్టీ : కాంగ్రెస్
నియోజకవర్గం : పెద్దపల్లి
వచ్చిన ఓట్లు : 1,18,888
మెజార్టీ : 55,108

### దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
పార్టీ : కాంగ్రెస్
నియోజకవర్గం : మంథని
వచ్చిన ఓట్లు : 1,03,822
మెజార్టీ : 31,380

### కవ్వంపల్లి సత్యనారాయణ
పార్టీ : కాంగ్రెస్
నియోజకవర్గం : మానకొండూర్
వచ్చిన ఓట్లు : 96,773
మెజార్టీ : 32,365

### ఆది శ్రీనివాస్
పార్టీ : కాంగ్రెస్
నియోజకవర్గం : వేములవాడ
వచ్చిన ఓట్లు : 71,451
మెజార్టీ : 14,581

### రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్
పార్టీ : కాంగ్రెస్
నియోజకవర్గం : రామగుండం
వచ్చిన ఓట్లు : 92,227
మెజార్టీ : 56,794



కరీంనగర్: కౌంటింగ్ కేంద్రం సమీపంలో బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

# ఎనిమిది స్థానాల్లో కాంగ్రెస్ ఐదు స్థానాల్లో బీఆర్ఎస్
# విజయం

- పూర్వ కరీంనగర్ జిల్లాలో ఎనిమిది సీట్లు హస్తం కైవసం
- ఐదు చోట్ల 'గులాబీ' జయకేతనం
- ఖాతా ఓపెన్ చేయని బీజేపీ
- ఈటల, బండి, అర్వింద్ పరాజయం
- మొదటిసారి అసెంబ్లీలోకి ఎనిమిది మంది అభ్యర్థులు
- వరుసగా ఐదోసారి కేటీఆర్, నాలుగోసారి గంగుల గెలుపు
- జగిత్యాల, కోరుట్ల, మానకొండూర్ అభ్యర్థులు ముగ్గురూ డాక్టర్లే

..మధ్యపేజీలో

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన అసెంబ్లీ ఎన్నికల ఫలితం రానే వచ్చింది. ఆదివారం ఉదయం నుంచే నియోజకవర్గాల వారీగా కౌంటింగ్ మొదలు కాగా, మధ్యాహ్నం నుంచి ఒక్కొక్కరి భవితవ్యం తేలింది. పూర్వ కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. 13 నియోజకవర్గాలకు గానూ ఎనిమిది స్థానాలను సొంతం చేసుకున్నది. మిగిలిన ఐదు స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. బీజేపీ మాత్రం ఖాతా తెరువక పోగా.. ఆ పార్టీలో సీనియర్ నాయకులైన బండి సంజయ్, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ ఓటమి పాలయ్యారు. గెలిచిన వారిలో మాకునూరి సంజయ్ కుమార్, సంజయ్ కల్వకుంట్ల, కవ్వంపల్లి సత్యనారాయణ ముగ్గురూ వైద్యులే కాగా, ఈసారి ఎనిమిది మంది మొదటిసారి అసెంబ్లీలో అడుగు పెట్టబోతున్నారు. కాగా, సిరిసిల్ల గడ్డపై నుంచి ఉప ఎన్నికను కలుపుకొని వరుసగా ఐదోసారి కేటీఆర్, కరీంనగర్ నుంచి వరుసగా నాలుగోసారి గంగుల కమలాకర్ జయకేతనం ఎగురవేశారు. కాగా, కరీంనగర్ అసెంబ్లీ ఫలితం చివరి వరకూ ఉత్కంఠ రేపినా.. చివరకు గంగులే విజయం సాధించారు.

- కరీంనగర్, డిసెంబర్ 3 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



తిమ్మాపూర్: అల్గునూర్‌లో నృత్యం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు




కరీంనగర్: కౌంటింగ్ కేంద్రంలో బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తున్న సిబ్బంది